
# సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సభను విజయవంతం చేయండి

## బీజేపీ మండల అధ్యక్షులు చంద్రకాంత్ పిలుపు



ఇది కద నిజం,నవాబుపేట్: ప్రధానమంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నరేంద్ర మోదీ తొలిసారిగా తెలంగాణకు రానున్న నేపథ్యంలో, మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నవాబుపేట్ మండల బీజేపీ అధ్యక్షులు చంద్రకాంత్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని రాష్ట్రానికి సుమారు 8,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన సభకు నవాబుపేట్ మండలం నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందనే సంకేతాన్ని చాటిచెప్పేలా, ఈ సభకు జన సమీకరణను పెద్ద ఎత్తున చేపట్టి విజయవంతం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.






# ఎస్పీఎఫ్ సిబ్బంది 10 కిలోమీటర్ల పరుగు

## అనంతరం కల్యాణకట్టలో 'స్వచ్ఛ భారత్'

ఇది కద నిజం,యాదగిరిగుట్ట: టీజీ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు, యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం సిబ్బంది శుక్రవారం తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు 10 కిలోమీటర్ల పరుగు నిర్వహించారు.అనంతరం కొండ కింద ఉన్న కల్యాణకట్ట వద్ద 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. భవాని శంకర్ (ఐఏఎస్ ) పాల్గొనగా, ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ కే. శేషగిరి రావు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సురక్షితంగా తరలించారు. ఈ సేవలో ఎస్ఐ రవి, ఏఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ బహిరంగ సభ విజయవంతం చేయాలని బీజేపీ నేతల ప్రచారం




ఇది కద నిజం: నాంపల్లి నియోజకవర్గంలోని పద్మనాభనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ముఖేష్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ పూల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 10న నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ సభ వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో ప్రతి సోమవారం 'ప్రజావాణి'

ఇది కద నిజం,బాన్సువాడ, మే 8 : ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకగా చేపట్టిన "ప్రజావాణి" కార్యక్రమం ఇకపై రెవెన్యూ డివిజన్ స్థాయిలోనూ అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం బాన్సువాడలోని ఆర్డీవో కార్యాలయంలో ఈ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్డీవో ఇన్‌చార్జి ఆర్. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన డివిజనల్ స్థాయి అధికారులు ప్రత్యక్షంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని ఆయన పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టేలా యంత్రాంగం కృషి చేస్తుందని వెల్లడించారు. కావున, డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కపిలేశ్వరపురం మండల హైస్కూల్స్

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



కపిలేశ్వరపురం,మే 8(ఇది కద నిజం) : కపిలేశ్వరపురం మండలం నకు సంబంధించి 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాదించిన ప్రభుత్వ హైస్కూల్స్ విద్యార్ధులను శుక్రవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. 574 మార్కులతో మండల మొదటి ర్యాంకు సాధించిన వాకతిప్ప జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఎస్.కె.రేష్మ ను, 572 మార్కులతో మండల రెండవ ర్యాంకు సాధించిన అంగర జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన కె.శ్రీనివాస్ ను, 570 మార్కులతో మండల మూడవ ర్యాంకు సాధించిన టేకి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఎ.పూజ్య లక్ష్మీతులసి లను ఎమ్మెల్యే వేగుళ్ళ దుశ్శాలువాతో సత్కరించి, అభినందించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్ధులను ఎమ్మెల్యే అన్నారు..

# దేవరపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం వల్ల దగ్ధమైన ఇంటిని పరిశీలించి బాధితులను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు



రావులపాలెం (ఇది కద నిజం )మే :8 కోనసీమ జిల్లా రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో ఇటీవల బొక్కా వెంకటేశ్వరరావు ఇల్లు అగ్ని ప్రమాదం జరిగింది. కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో జగ్గిరెడ్డి,గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు సహాయం చేస్తూ రూ.25,000 వేల రూపాయల నగదు అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

# గోడ్‌మేగావ్‌లో వరి కొనుగోలు కేంద్రం పరిశీలన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 08: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గోడ్‌మేగావ్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక లారీకి వరి లోడింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా కొనుగోలు చేసిన వరి గుట్టలపై తప్పనిసరిగా టార్పాలిన్ కప్పి, వర్షం లేదా తేమ కారణంగా ధాన్యం నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.

# నెల్లూరు జిల్లా యాదవ భవన్ నిర్మాణ పనులకు లక్షవిరాళం



నెల్లూరు జిల్లా నెల్లూరు(ఇది కద నిజం ):-నెల్లూరు జిల్లా యాదవ భవన నిర్మాణం అభివృద్ధి కోసం హైదరాబాద్ వ్యాస్తవులు కీ"శే"శ్రీ ఉడతా కృష్ణమూర్తి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు వ్యాపారవేత్త శ్రీ ఉడతా విజయకుమార్ యాదవ్ ఒక లక్షల రూపాయల చెక్కును యాదవ భవన్ నిర్మాణ పనులకు యాదవ భవన్ నిర్మాణం కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవ్ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని శ్రీ ఉడతా విజయకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. అదేవిధంగా తన వంతు బాధ్యతగా హైదరాబాదులో ఉన్న మన యాదవ ప్రముఖులతో చర్చించి వారి భాగస్వామ్యాన్ని, వారి వంతు సహకారాన్ని భవన నిర్మాణంలో అందించేలా ప్రయత్నిస్తానని వారు తెలిపారు.కీర్తిశేషులు శ్రీ ఉడతా కృష్ణమూర్తి యాదవ్ గారి జ్ఞాపకార్థం భవనమునకు సహృదయతో విరాళముగా ఇచ్చిన దాతలు శ్రీ ఉడతా విజయకుమార్ యాదవ్ గారి దంపతులకు ట్రస్టు సభ్యులు శ్రీ బొమ్మి నాగ కిషోర్ యాదవ్, శ్రీ అనంగి రమణయ్య యాదవ్, శ్రీ రాయి రమణయ్య యాదవ్, శ్రీ గంగుల మధుసూదన్ యాదవ్, శ్రీ ఉడత శ్రీహరి యాదవ్ ,శ్రీ కాంజీవరం నాగేంద్ర యాదవ్, శ్రీ చిల్లూరు వెంకట రమణయ్య యాదవ్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మన యాదవ భవన్ నిర్మాణంలో అందరూ తమ వంతు సహాయ సహకారాలను అందించి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకునేలా చేయూతనందిస్తున్న యాదవ బంధువుల అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# 30 రోజులుగా చల్లటి మజ్జిగ పంపిణీ

## వేసవి తాపానికి చల్లని మజ్జిగ పంపిణ చేస్తున్న జేసిఐ విశాఖ




మద్రిపాలెం,మే 08 (ఇది కద నిజం): విశాఖపట్నంలోని మద్రిపాలెం రైతు బజార్ సమీపంలో జేసీఐ విశాఖ వ్యాలీ ఆధ్వర్యంలో గత 30 రోజులుగా చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ 20 నుంచి 30 లీటర్ల మజ్జిగను దాహార్తులకు అందిస్తూ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జెసిఐ జోన్-4 జెడ్‌వీపీ వసంతవాడ చైతన్య, పల్లి భవ్య, జేసీఐ విశాఖ వ్యాలీ పాస్ట్ ప్రెసిడెంట్ కె.కృష్ణ, సెక్రటరీ జిగ్నేష్, ట్రెజరర్ దివ్యజిత్, ఎల్.సురేష్ బాబు పాల్గొన్నారు. అలాగే హెల్తీ వాకర్స్ పార్క్ సభ్యులు, ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## కిరణ్‌పల్లి తండాలో 100 శాతం

# స్వీయ గణన పూర్తి



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 08: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కిరణ్‌పల్లి తండాలో బుధవారం రోజున 100 శాతం స్వీయ గణన విజయవంతంగా పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆశిష్‌వన్ ఆదేశాల మేరకు ఈ స్వీయ గణన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్, పరేడ్పల్లి గ్రామ సర్పంచ్ ఆకారం రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే సంబంధిత సిబ్బంది సమన్వయంతో స్వీయ గణన ప్రక్రియను పూర్తిచేశారు. అధికారులు మాట్లాడుతూ, స్వీయ గణన పూర్తిస్థాయిలో జరగడం వల్ల ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అవసరమైన సమాచారం ఖచ్చితంగా అందుతుందని తెలిపారు.

# ఎడ్యుకేషనల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు



విద్యార్థులను విద్యాసంస్థలకు తీసుకొని వెళ్లే బస్సులపై తనిఖీలు నిర్వహించి భద్రత ప్రమాణాలను పరిశీలిస్తున్నామని డిటిసి ఎం పురేంద్ర తెలిపారు.స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయం నుండి శుక్రవారంనాడు డీటీసీ యం. పురేంద్ర ఒక ప్రకటనను విడుదల చేశారు, డీటీసీ యం. పురేంద్ర మాట్లాడుతూ విద్యార్థులను స్కూలుకు కాలేజీలకు తీసుకొని వెళ్లే బస్సులలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోని స్కూల్స్, కాలేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలను రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు డీటీసీ యం. పురేంద్ర తెలిపారు. జిల్లాలో 1571 విద్యాసంస్థలకు చెందిన బస్సులు నడుస్తున్నాయని, వాటిపై ఈనెల 1వ తారీఖు నుండి ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందానికి సుమారు 130 బస్సుల చొప్పున తనిఖీ బాధ్యతలు అప్పగించినట్లు డీటీసీ వెల్లడించారు.

# ధర్మవరంలోపట్టణంలో కిడ్నాప్ కలకలం



ధర్మవరం (ఇది కద నిజం): ఆర్డీవో ఆఫీసుకు వాయిదా నిమిత్తం వచ్చిన నారాయణ అనే వ్యక్తిని కిడ్నాప్ చేశారు.బాధితుడు నారాయణది ముదిగుబ్బ మండలం కమ్మవారిపల్లిగా గుర్తించారు. నారాయణ అనే వ్యక్తికి రవి అనే వ్యక్తికి భూ వివాదం ఉన్నట్టుగా పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ధర్మవరం ఒకటవ పట్టణ సిఐ నాగేంద్ర ప్రసాద్ అండ్ టీం వెంటనే రంగంలోకి దిగారు. కిడ్నాపర్ రవి గ్రే కలర్ ఇనోవాలో నారాయణను కిడ్నాప్ చేసినట్టుగా గుర్తించారు. బాధితుడు నారాయణను విచక్షణ రహితంగా కొట్టుకుంటూ లాకెళ్లినట్టుగా చూసిన వాళ్లు చెబుతున్నారు. 20 నిమిషాల్లో ముద్దాయిలను అరెస్టు చేశారు. వన్ టౌన్ పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

